ఆర్థిక విశ్వాసము

**40** రోజుల పరిశుద్ధ గ్రంథ అధ్యయన సిరీస్

ప్రభువా, నీ ఆర్థిక రాబడి మార్గమధ్యలో ఉన్నందుకు గాను
నీకు ధన్యవాదములు

ఆర్థిక విశ్వాసము

ఆర్థిక విశ్వాసము

**40** రోజుల పరిశుద్ధ గ్రంథ అధ్యయన సిరీస్

పరిచయం

శిష్యులైన మనము భారతదేశ ఉపఖండంలో నివసించుచున్నప్పుడు, కొన్ని సందర్భాలలో మనకు ఈ రీతిగా అనిపిస్తుంది, ప్రపంచంలో ఉన్న ఇతరులతో పోల్చుకుంటే మనం బీదవాళ్ళము అని. కనుక మనం నిరంతరం ఆర్థికంగా పోరాడుతూ, ఆర్థికంగా ఇవ్వడానికి ఇబ్బంది పడతాము. కొన్ని సార్లు సంఘంలో ఉన్న ఇతరుల కంటే నా పరిస్థితి సరిగా లేదు అనుకుంటాము. మనకు అనిపిస్తుంది చాలినంత సంపాదించట్లేదు, చాలినంత లేదు అని. క్రీస్తుకు కట్టుబడి ఉండడానికి పోరాడుతుంటాం. ఏలయనగా మన ఆర్థికంగా ఎదుర్కొనే సమస్యలు లేక నిర్ణయం వలన.

మన ఆర్థికపరమైన నిర్ణయాలను పరిశీలిస్తూ ఉండాలి. మనము సమయానుగుణంగా మన ఆర్థిక పరిస్థితి విశ్లేషిస్తూ ఈ ప్రశ్నలను వేసుకోవాలి. నేను ఎంత సంపాదిస్తున్నాను? నా రాబడిని బట్టి నాకు తృప్తి ఉందా? నేను చాలినంత సంపాదిస్తున్నాను అనుకోవడానికి ఇంకా ఎంత ఎక్కువ సంపాదించాలి? నా ఖర్చులు ఏమిటి? నా అవసరాలకు అనుగుణంగా జీవిస్తున్నానా? తెలివిగా ఖర్చు పెడుతున్నానా? డబ్బు ఖర్చు పెట్టేటప్పుడు సరియైన నిర్ణయాలు తీసుకుంటున్నానా? ఆర్థికంగా సరిగ్గా నిర్వహించట్లేదు అనే బాధతో నేను జీవిస్తున్నానా? నేను దేవునికి ఇస్తున్నానా? ఎంత ఇస్తున్నాను? కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేస్తున్నానా? చాలినంత నా కుటుంబానికి సమకూరుస్తున్నానా? డబ్బు విషయాలు నిరంతరంగా ఒక ఉద్రిక్తతను మరియు ఒత్తిడిని గృహంలో కల్పిస్తున్నాయా? అన్ని వేళలయందు నీవు అప్పు తీసుకుంటున్నావా? అప్పు తిరిగి చెల్లిస్తున్నావా? నీవు అప్పుల్లో ఉన్నావా? వడ్డీ వ్యాపారి యొక్క బంగారంగాని ఇతర వస్తువులు తాకట్టు పెట్టావా?

ఈ విషయంలో మనందరికి సహాయం కావాలి. సమాధానం కొరకు దేవుని వాక్యం తట్టి చూడాలి. మంచి సలహాలను తీసుకోవాలి. మనం డబ్బు వ్యవహారాలను తిరిగి దృష్టి సారించాలి. వచ్చే **40** రోజులు మన అందరి లక్ష్యం, ప్రతిరోజు దేవునితో మరియు ఆయన వాక్యంతో సమయం గడపాలి. పరిశుద్ధాత్మ ఒప్పించే విషయాలను వ్రాయడానికి ఒక ప్రార్థనా సమయం పుస్తకాన్ని ఉపయోగించండి. నీవు నేర్చుకునే విషయాలను శిష్యరిక భాగస్వామితో పంచుకోండి. ఈ పాఠాల నుండి ఎవరు ఏమి నేర్చుకుంటున్నారో అనే విషయాలను నీ కుటుంబంతో పంచుకో. నీవు ఉన్న స్థలాల్లో ఇతర సహోదరి, సహోదరులతో పంచుకో.

**<u>వారం-1తో ప్రారంభిద్దాము. రోజు-1</u>**

**<u>వారం-1</u>**

**<u>పరలోకమునకు మరియు భూమికి ప్రభువు</u>**

"నీతో తీసుకుని వెళ్ళలేవు గాని - నీకంటే ముందు పంపకలవు" రండి ఆల్కార్న్ సంపద యొక్క సూత్రం

**<u>వారం1: పరలోకమునకు మరియు భూమికి ప్రభువు</u>**

ఒక విషయంలో స్పష్టంగా ఉందాము - మన ప్రభువు పరలోకమునకు మరియు భూమికి ప్రభువై ఉన్నందున, సమస్తము ఆయన సొత్తు. అవును, నీవు, నీ బొమ్మలు, నీ పరికరములు, నీ సమయం, నీ ధనం, నీ ఆస్థులు, నీ సంపదలు, నీ కుటుంబం, నీ స్నేహితులు, సమస్తము ఆయన సొత్తు ........ ఈయనే ప్రభువు

**<u>రోజు-1: పరలోకము మరియు భూమి యొక్క ప్రభువు</u>**

కీర్తనలు **24:1-4**

ఊహించండి నీవు ఈ "ప్రభువుని" గురించి వెనకస కలవనట్లైతే. సమస్తము ఆయన సొత్తు అని నీవు కనుగొన్నావు - నీ స్థలము, నీ ఇల్లు, నీ భవిష్యత్తు, నీ వాహనము, నీ కుటుంబము - నీకు విషయం అర్థమైంది. అయినను ఆయన నిన్ను బానిసగా చూడట్లేదు, గౌరవంగా చూస్తున్నారు. ఆయన అత్యున్నత అధికారం నీకు దేవునితో ఉన్న సంబంధంపై ఎలాంటి ప్రభావం చూపుతుంది.

మనం దేవున్ని చూసే దృష్టిని బట్టి, మనం సిరిసంపదలు మరియు వనరులను దృష్టించే విధానంలో మార్పు వస్తుంది.

దేవుడే సమస్తానికి యజమాని అని తెలిసి కూడా, నీకున్న వాటిని చూసే విధానంలో మార్పు లేకపోతే ఎలా?

కీర్తనలు : **33:6-9**

- దేవుని యొక్క విశాలతను పరిగణించండి.
- ఆయన పరలోకమును అందులోనే నక్షత్రాలను కలిపి సృష్టించెను.
- ఆయన సముద్రాలను జాడిలో నిల్వ ఉంచును.

- మాట ద్వారా ప్రపంచాన్ని ఉనికిలోనికి తీసుకొని వచ్చెను.
- మనము ఆయనను ఏ రీతిగా సంప్రదించాలి?

కీర్తనలు 115: 15 (పైకి చూస్తూ పరిశుద్ధ గ్రంథమును చదువుడి)
దేవుడు అదృశ్యకరుడు (వ2) పరలోకము, భూమియొక్క సృష్టికర్త (వ15)

| |
|---|
| సూచనలు: ప్రతి వారం యొక్క బైబిల్ పఠనంలో 7 విభాగాలు కలిగి ఉంటాయి.<br>సమయాన్ని బట్టి వేర్వేరు రోజుల్లో లేక ఒకేసారి చదవగలరు.<br>బైబిల్ పఠనం ద్వారా, ప్రార్థన, ప్రామాణికత, నిజాయితీ, నమ్రత, ఖచ్చితమైన నిర్ణయాలు పరిశుద్ధాత్మను బలపరచి మీలో క్రీస్తును ఏర్పాటు చేయడంలో ఉపయోగపడతాయి. |

పేజీ -5
దీని అర్థం ఏమిటి: పరలోకము ప్రభువునకు (దేవునికి) చెందినది, కాని భూమి మనుష్యులకు చెందినది అనియా?
రోజు 2: పరలోకము మరియు భూమి యొక్క ప్రభువు

కీర్తనలు 96: 1-13
(వ3-6)

"అన్య జనులలో ఆయన మహిమను ప్రచురము చేయుడి"
ఆయన అధిక స్తోత్రము పొంద తగినవాడు. సమస్త దేవతల కంటే పూజ్యనీయుడు అనుటకు కొన్ని కారణములు వ్రాయుడి.

(వ7-10) దేవునికి చెల్లించుట అనగానేమి?
దేవునికి చెందిన గుర్తింపును మనము ఎలా చెల్లించాలి?

(వ11-13) మనము నిశ్శబ్దంగా ఉన్నను సృష్టిలో ఎలాంటి భాగాలు ఆయనను స్తుతిస్తున్నాయి? సృష్టిలోని ప్రతిభాగము దేవునిని స్తుతిస్తుంది అని చెప్పబడినది. మనుష్యుడు మాత్రమే నిర్ణయం తీసుకుంటాడు. ఆయనను స్తుతించడానికి, దీని కొరకే మనుష్యుడు సృష్టించబడినాడు. ప్రపంచానికి ఆయనను చాటించడానికి నిర్ణయం తీసుకో.

కీర్తనలు 8: 1-9

(వ1) దేవుని నామము భూమియందు అంతట ఎంతో ప్రభావము కలది అనగా ఏమిటి?

(వ2-4) దేవుడు ఎవరు అని యెరిగిన తరువాత, నీ గురించి నీకు ఏమి అనిపిస్తుంది?

రోజు-3: అందరి ప్రభువు

దేవుని ముఖ్య ఉద్దేశ్యము సమస్త దేశాలు ఆయనను అందరి ప్రభువుగా గుర్తించాలని. దేవుని నామమునకు భయపడుటకు ఆయన మహిమకు భక్తి కలుగుట అనగా మీ దృష్టిలో ఏమిటి?

అ॥ కా॥ 10:34-38 ఈ సందర్భంలో పేతురు ఏమి గ్రహించెను అనగా, రక్షణ సువార్త అందరికి, అనగా అన్యులకు మరియు యూదులకు, యేసు అందరికి ప్రభువు అని కార్నేలికి తెలియజేస్తూ, మొదటిగా మారిన అన్యుడు. దేశాల యొక్క పటమును చూడుడి, ఏ రీతిగా దేవుడు అన్ని దేశముల ప్రజలు మరియు వారి నాలుకలు యేసు యొక్క రక్తములో ఏకీకృతము కావాలని కోరుకుంటున్నారో దీనిని పరిగణనలోనికి తీసుకొని, ఆయనను ఆరాధించుటలో, ఒకనిని ఒకడు ప్రేమించుటలో సృష్టికర్తతో సరియైన సంబంధం కలిగి ఉండేలా సమస్త దేశ ప్రజల కొరకు ప్రార్థన చేయుడి.

నీ దృష్టిలో ప్రాముఖ్యమైన కొన్ని దేశాలను ఎంచుకొని అక్కడ ఉన్న సంఘముల కొరకు ప్రార్థన చేయుడి. మా కొరకు ప్రార్థన చేయుడి, దేవుని ప్రజలు సవాళ్ళను అధిగమించుటలో, (ఆర్థిక, రాజకీయ అనుమతులు) యేసును గురించి ప్రపంచంలో ఉన్నవారు తెలుసుకొనుటకు సహాయపడటంలో.

రోమ 10:12-21

దేవుని యొక్క సహనం, క్షమాపణ, కృపను బట్టి కృతజ్ఞత చెల్లించుడి. ఎంతగా ప్రతి మనుష్యుడు రక్షింపబడాలి సత్యమును గ్రహించే జ్ఞానం పొందాలని అర్థం చేసుకొనుటకు ప్రార్థన చేయుము. దేవుని ద్వారా వాడబడి ఆయన ప్రేమను అన్ని దేశాల ప్రజలకు తెలియజేయబడటానికి లోకరీతికరమైన బలహీనతలు అధిగమించడానికి, వస్తుపర ఆశలు, సోమరితనం, లేక స్వార్థంలో నుండి అధిగమించడానికి ప్రార్థన చేయుడి.

రోజు 4: నీకు ప్రభువు

ద్వితీయోపదేశకాండము 8:6-20

(వ6-9) దేవుడు ఇశ్రాయేలీయులకు ఇచ్చినది, ప్రస్తుతం నీవు ఉంటున్న దేశాన్ని ఏ రీతిగా పోల్చవచ్చు? లేక వేటిని బట్టి నీవు కృతజ్ఞత కలిగి ఉండాలి?

పేజీ 6

**(వ18)** "దేవుడు .... ఆస్థిని సంపాదించే సామర్థ్యం నీకు ఇస్తాడు" దీని అర్థం ఏమిటి నీ విషయంలో.

**(వ19-20)** "ఎన్నడు ప్రభువును" మరచిపోను అని ఎలాంటి నిర్ణయం తీసుకుంటావు

**1 కొరంథి 6:19-20:** "మీరు మీ సొత్తు కాదు", విలువపెట్టి కొనబడిన వారు, గనుక దేవునికి మహిమ పరచుడి.

ఈ యొక్క వచనం మనకు ఎలాంటి అర్థానిస్తుంది?

**2.** కొరంథి **8:9**

క్రీస్తు బీదవానిగా మారుట అనగా మీకు ఎలాంటి అర్థం ఇస్తుంది? ఇప్పుడు నీవు ధనవంతుడవు అనగా మీ దృష్టిలో దీని అర్థం ఏమిటి?

రోజు **5:** నా ఆస్థికి ప్రభువు

లూక్ **16: 1-15** వ**8)**

వ**9)**

ఈ సందర్భంలో, యుక్తిగల నిర్వాహకుడి ఉపమానమును యేసు వర్ణించెను. ఏ రీతిగా డబ్బు యొక్క లెక్కను సరిగ్గా నిర్వహించనందుకు ఉద్యోగం కోల్పోయే పరిస్థితి నుండి కొన్ని పనికి వచ్చు నిర్ణయాల వలన అన్నీ కోల్పోకుండా తనను తాను రక్షించుకొనెను.

అనైతికంగా నిర్వాహకుడి చర్యలు ఉన్నప్పటికీ, అతన్ని సిఫార్సు చేయుటకు యేసు కొన్ని మార్గాలను కనుగొనెను.

వ**9** నుండి ఎలాంటి అర్థాన్ని నీవు పొందుకోగలవు.

వ**10-12**

ఏ మార్గాలలో నీవు ఎక్కువలోను నమ్మదగిన వాడవు? దేవుడు మీకు అప్పగించని బాధ్యతను బట్టి ఈ వాక్యం మిమ్ములను ఏ రీతిగా హెచ్చరిస్తుంది?

వ**13=**

యేసు ఏదో ఒక విగ్రహాలను లేక శోధనలను ఉపయోగించి ఈ ఉపమానమును వివరించవచ్చు, ఏ రీతిగా ఈ ప్రపంచం మనలను పరిపాలిస్తుంది అనడానికి. కాని ఎందుకు ఆయన

ధనమును ఉపయోగించారు (ధనమును తర్జుమా చేస్తే ఇక్కడ అది ఆస్తి). ఒకవేళ మీరు ధనమును ప్రేమించే వారిగా ఉంటే, మనకు దేవునితో ఉన్న సంబంధం దెబ్బతింటుంది అని ఏ రీతిగా దేవుడు బోధించెను.

వ14-15 -

ఆ రోజులలో పరిసయ్యులు "ధర్మశాస్త్రమును రక్షించేవారలు", అదే రీతిగా ~~ఈ~~ రోజులలో శిష్యులు కూడా, వారు నీతిమంతులైన (యూదులు)గా పిలవబడి విశ్వాసానికి కట్టుబడే వారిగా పిలవబడినవారు.

ఒక "కట్టుబడిన" మరియు ఉత్సాహపూరితమైన" యేసు యొక్క శిష్యులు, ఆ రోజులలో పరిసయ్యులు పడిన ఉచ్చులో మనము కూడా పడే అవకాశం ఉంది.

ఎలాంటి ముఖ్య సూత్రాలు ~~ఈ~~రోజు యొక్క వాక్యం నుండి మీకు వర్తిస్తాయి?

**<u>రోజు6: దైవత్వంలో ఉండే సవాళ్ళు</u>**

ధనాపేక్ష పాడు చేస్తుంది. **1** తిమోతి **6:10** కొంతమంది వారి విశ్వాసాని కోల్పోతూ ఉంటారు, ఎందుకనగా ధనం పట్ల వారికి ఉన్న ప్రేమ వలన.

ఇది మెల్లమెల్లగా జరగవచ్చు, ఏలననగా "స్థిరత్వం" తరువాత "అభివృద్ధి" తర్వాత సుఖాల పట్ల కోరికలు మన మనసును హృదయాన్ని బంధిస్తాయి. అధికంగా కావాలి అనే కోరిక మీ హృదయాన్ని ఏ రీతిగా లాగుతుంది? అత్యాశ నుండి నీ హృదయాన్ని కాపాడుకో. లూక్ **12:13-21** ధనవంతుడైన వెర్రివాడు.

- అత్యాశ నిన్ను ఏ విధంగా శోధనలో పడేస్తుంది.
- భూమి మీద నిధులు సమకూర్చుకుంటున్నందుకు నీకు ఎలాంటి బాధ ఉంది?
- పరలోకంలో అధికంగా నీవు నిధులను ఎలా సమకూర్చుకోగలవు.

లుకా **16:19-31** ధనవంతుడు మరియు దరిద్రుడు

- సుఖాలను ఎలా అనుభవిస్తున్నావు నీవు
- నీ చుట్టు ప్రక్కన ఉన్న బీదవారి గురించి నీకు ఎంతగా తెలుసు?

రోజు 7: దైవత్వం పైన ప్రతిబింబించుట

**1** తిమోతి **6: 17-19**

ఈ వచనం చదివినప్పుడు సాధారణంగా మనకు అనిపిస్తుంది ఈ వచనం నాకు వర్తించదు. ప్రపంచంలో ఉన్న ధనికులకు వర్తిస్తుంది. వారితో పోల్చుకుంటే మనం బీదవాళ్ళము అని అనుకుంటాము.

www.globalrichlist.com వెబ్‌సైట్‌లో నీ రాబడి టైప్ చేస్తే తెలుస్తుంది ఎంత ధనికుడవో, బీదవాడివో అనే విషయం

- నీవు ఒకవేళ రూ. **10,000/-** నెలకు సంపాదిస్తు ఉన్నట్లైతే, నీవు ప్రపంచంలో ఉన్న **19.79%** ధనికుల జాబితాలో ఉంటావు. వేరే మాటల్లో చెప్పాలంటే ప్రపంచంలం ఉన్న **(100)** వందమందిలో **80** మంది నీ కన్నా బీదవారు.
- ఒకవేళ నీ ఆదాయం నెలకు రూ. **30,000/-**లు ఉంటే, నీవు **3.40%** ధనికులైన ప్రజల్లో మీరు ఒకరు ఈ ప్రపంచంలో.
- ఒకవేళ నీవు రూ. **50,000/-** నెలకు సంపాదిస్తున్నట్లైతే, ఆదాయంలో నీవు **0.86%** ధనికులైన ప్రజల్లో నీవు ఒకడివి ఈ ప్రపంచంలో
- ఒకవేళ నీవు నెలకు ఒక లక్ష సంపాదిస్తున్నట్లైతే, ఆదాయ పరంగా ఈ ప్రపంచంలో **0.13%** ధనిక ప్రజల్లో నీవు ఒకడివి.

కనుక లోకంతో పోల్చుకుంటే నీవు ధనికుడివా? బీదవాడివా?

ఆర్థిక విశ్వాసము

నిన్ను దేవుడు ఎలా పరిగణిస్తున్నాడు – ధనికుడా లేక బీదవాడా?
ఇప్పుడు నీకు నీ గురించి తెలుసు ఈ లోకంతో పోల్చుకున్నప్పుడు, నీవు ధనవంతుడవా? లేక బీదవాడవా?

- ఇప్పుడు ఈ వాక్యాన్ని మరలా చదివి చూడూ దేవుడు నీకు ఏమి సెలవిస్తున్నారు?
- దేవుని దైవత్వం మరియు అత్యధిక అధికారం గురించి ఈ వారంలో నేను ఏమి నేర్చుకున్నా ను?
- నా గురించి నేను ఏమి గ్రహించాను?
- నేను ధనికుడను అను నిజాన్ని అంగీకరిస్తున్నావా? నేను అంగీకరిస్తున్నానా ఇది నా శోధనలు అని.

- ➢ నీ సంపద దేవుని వద్ద నుండి వస్తుంది అని నేను నమ్ముచున్నానా?
- ➢ దేవుని ధనమునకు నేను ఒక నిర్వాహకుడను లేక ఒక సేవకుడను అని నమ్ముతున్నానా?
- ➢ దేవుని వనరులను సరిగా నిర్వహించకపోతే ఇది పాపం అని నేను ఒప్పుకున్నానా?

నా ప్రార్థన ఏమిటి?

రెండవ వారము – గృహ నిర్వాహకులు
‘‘సమస్తము దేవునికి చెందినది – నేను ఆయన నిర్వాహకుడను’’
రాండి ఆల్ ఆల్‌కార్న్, నిధి యొక్క సిద్ధాంతం
‘‘దేవుడు ప్రతి విషయానికి యజమాని. నేను ఆయన నిర్వాహకుడను’’ – రాండి ఆల్‌కార్న్ – ది ట్రెజర్ ప్రిన్సిపుల్స్
దేవుడు స్వర్గానికి, భూమికి ప్రభువై యున్నాడని మనందరము ఒప్పందల కలిగియున్నాము. సమస్తము ఆయనవే. నాకును నా సంపదకును ఆయనే ప్రభువు. ఈ వారము దేవుడు నిర్వాహకుడిగా నాకు యిచ్చిన పాత్రపై దృష్టి సారిద్దాం

మత్తయి 25:21

అతని యజమానుడు – భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచములో నమ్మకముగా ఉంటివి, నిన్ను అనేకమైన వాటి మీద నియమించెదను, నీ యజమానుని సంతోషములో పాలుపొందుమని అతనితో చెప్పెను.

**8వ దినము – నమ్మకమైన గృహ నిర్వాహకుడు**

‘‘ఈలాగున క్రీస్తు సేవకులమనియు, దేవుని మర్మముల విషయములో గృహ నిర్వాహకులమనియు, ప్రతి మనుష్యుడు మమ్మును భావింపవలెను. మరియు గృహ నిర్వాహకులలో ప్రతివాడును, నమ్మకమైన వాడై యుండుట అవశ్యము (1 కొరింథీయులకు 4:1-2).

‘‘ఎందుకనగా నీకు ఆధిక్యము కలుగ జేయువాడెవడు? నీకు కలిగిన వాటిలో పరుని వలన నీవు పొందనిది ఏది? పొందియుండియు పొందనట్లు నీవు అతిశయింపనేల? (1 కొరింథీయులకు 4:7).

- పరిశుద్ధ గ్రంథము ప్రకారము గృహనిర్వహణ అనగా, దేవుని వనరులను దేవుని మార్గములో దేవునికి మహిమకరముగా వినియోగించుట.

- నీవు దాసుడవు లేక గృహనిర్వాహకుడవు అంటే అర్థము ఏమిటి?
- అప్పగించుట అనగా ఒకని సంరక్షణ లేక రక్షణలో ఉంచుట. దేవుడు మనకు అనేక విషయములను అప్పగించాడు.

మనకు దేవుడు అప్పగించిన అనేక విషయముల పట్టికను తయారుచేయండి.

- కుటుంబం
- సంబంధాలు
- ఆస్తులు
- ప్రతిభలు
- అవకాశాలు
- వృత్తిపరమైన ఆధిక్యతలు
- ఇతరులు

- ప్రత్యేకార్హత అనగా నాకు ప్రత్యేకమైన అధికారములు లేక వ్యవహారమునకు అర్హుడనని అంతర్గతముగా ఉన్న ఒక నమ్మకము. దేవుడు మనకు అప్పగించిన వనరులతో తృప్తి చెందకపోవటంగా దీనిని అభివర్ణించవచ్చును. ఒక నమ్మకమైన గృహనిర్వాహకునిగా మనకున్న సామర్థ్యాన్ని ఈ ప్రత్యేకార్హత అన్న భావన ఏ విధముగా ప్రభావితము చేస్తుంది?
- ఒక నమ్మకమైన గృహనిర్వాహకునిగా దేవుడు మనకు అప్పగించిన ప్రతి దానిని సక్రమముగా వినియోగించుటకు మరియు ప్రత్యేకార్హత అనే భావన లేకుండా నిర్వహించుటకు ప్రార్థన చేయుదము.

**<u>9వ రోజు – గృహనిర్వాహకుపు ఉపమానము</u>**

మత్తయి **25:14-29** ఈ ఉపమానము ఇద్దరు నమ్మకమైన దాసులు మరియు ఒక సోమరియైన దాసుని స్వభావమును వర్ణిస్తుంది.

- ఈ ఉపమానము మనకు వర్తిస్తుంది. దేవుడు యజమాని, మనము దాసులము/గృహనిర్వాహకులము. పది సంవత్సరముల కాల వ్యవధిలో మనము పదిలక్షల నుండి పదికోట్ల రూపాయలను నిర్వహిస్తున్నాము. ఇలా లక్షలు మరియు కోట్లు మన ఖాతాలో వస్తూ పోతూ ఉంటే మీకు ఎలా అనిపిస్తుంది?

- ప్రతి గృహనిర్వాహకునికి దేవుడు వివిధ రకముల వనరులను అప్పజెప్పారు. దేవుడు మనకు అప్పగించిన వనరులను ఇతరులకు ఇచ్చిన వాటితో పోల్చుకోవాలని ఈ ప్రత్యేకార్హత అనే భావన మనలను ఏ విధముగా శోధిస్తుంది.
- సోమరియు, అవిశ్వాసియైన దాసుడు తన పనికిరానితనమును ఏ విధంగా సమర్థించుకున్నాడు? (నిర్వహణపై అయిష్టతతో)
- దేవుడు నిన్ను ఏ విధముగా వర్ణిస్తాడు? (21వ వచనము) దేవుడు నమ్మకమైన దాసుడిని/గృహనిర్వాహకుని ఏ విధముగా సత్కరిస్తారు?

కంఠత వాక్యము – మత్తయి 25:21

**<u>10వ రోజు – గృహనిర్వాహకపు వ్యక్తిత్వము</u>**

రెండు రకములు – మిత వ్యయం లేక ఉదారం నీవు ఏ రకమైన స్వభావము కలవాడివి?

మిత వ్యయం: వినియోగించటము లేక ఖర్చు పెట్టడంలో పొదిమి, తెలివిగా పొదుపు చేయటం, ముందు జాగ్రత్తతో ఆదా చేయటం, వృధా చేయకపోవటం.

సామెతలు 14:23 ఏ కష్టము చేసినను లాభమే కలుగును. వట్టి మాటలు లేమిడికి కారణములు

సామెతలు 21:17 సుఖభోగములయందు వాంఛగలవానికి లేమి కలుగును. ద్రాక్షారసమును నూనెయు వాంఛించు వానికి ఐశ్వర్యము కలుగదు.

సామెతలు 21:20 విలువ గల ధనమును నూనెయు జ్ఞానుల యింటనుండును. బుద్ధిహీనుడు దాని వ్యయపరచును.

సామెతలు 31: 13, 17 ఆమె తన చేతులార వాటితో పనిచేయును ......... ఆమె నడికట్టు చేత నడుము బలపరచుకొని చేతులతో బలముగా పనిచేయును.

పై వచనముల నుంచి మీరు మిత వ్యయ స్వభావమును గూర్చి ఏమి నేర్చుకొన్నారు?

ఉదారంః ఔదర్యముగా ఇవ్వటం లేక పంచుకోవుట నిస్వార్థ స్వభావము.

కీర్తనలు 112:5 దయాళులును అప్పిచ్చువారును భాగ్యవంతులు, న్యాయవిమర్శలో వారి వ్యాజ్యము గెలుచును.
సామెతలు 11:25 ఔదర్యము గలవారు పుష్టినొందుదురు. నీళ్ళు పోయువారికి నీళ్ళు పోయబడును.
సామెతలు 31:20 దీనులకు తన చెయ్యి చాపును. దరిద్రులకు తన చేతులు చాపును.

పై వచనముల నుంచి మీరు ఉదార స్వభావమును గూర్చి ఏమి నేర్చుకొన్నారు?

మీకు అతి దగ్గరగా సరిపడే సమాధానమును ఎన్నుకొనండి.

1. నా ధనమును సరిగ్గా నిర్వహించుటకు నేను
   1) ప్రణాళిక (బడ్జెట్) కలిగి, దానికి కట్టుబడి ఉంటాను.
   2) నా ధనము యెడల అత్యంత స్పృహతో, చేతనతో ఉంటాను.
   3) నా ధనమును అనుభవించుటపై దృష్టి సారిస్తాను
   4) రేపటి గురించి ఆలోచించకుండా ప్రస్తుత పరిస్థితులకనుగుణంగా ఖర్చు పెడతాను.

2. భోజనము చేయుటకు బయటకు వెళ్ళినప్పుడు నేను
   1) మితముగా ఖర్చు పెట్టడానికి ప్రయత్నిస్తాను
   2) రెస్టారెంట్‌లో ప్రవేశించుట కన్నా ముందు ధరలను పరిశీలిస్తాను
   3) ధరను చూడకుండా నాకు కావలసినది తెమ్మంటాను
   4) ఆహారమమును తృప్తిగా భుజించి, మిగిలిన ఆహారమును ఇంటికి తీసుకుని వెళ్తాను.

3. నా షాపింగ్ (కొనుగోలు)ను ఇలా వర్ణించవచ్చు
   1) కొనుగోలు పట్టికను తయారుచేసి దానికనుగుణంగా కొనుట
   2) అవసరము ఉన్నప్పుడు మాత్రమే కొనుగోలు చేయుట
   3) కొనుగోలు పట్టిక లేకుండా, కొనుగోలును ఒక అనుభూతిగా ఆస్వాదించుట
   4) ఏదైనా చూసి, అది నాకు నచ్చితే కొనుట.

**4.** ధనమును సరిగ్గా నిర్వహించుటలో నాకు చాలా విలువైనది

**1)** సమకూర్చుకొనుట, పెట్టుబడి పెట్టుట

**2)** అనివార్యమైన పరిస్థితులకై ఎంత దాచానో చూచుకొనుట

**3)** నా కుటుంబానికి ఇచ్చుట.

**4)** దేవునికి మరియు ఇతరులకు ఇవ్వటానికి ఖర్చు పెట్టుట

పై ప్రశ్నలకు మీరు ఎన్నుకొనిన సమాధానములను బట్టి మిమ్మల్ని మీరు మిత వ్యయం లేక ఉదారములో ఏ స్వభావం కలవారునుకొంటున్నారు?

సమాధానములు **1, 2** – మితవ్యయం
సమాధానములు **3,4** – ఉదారం

- గృహనిర్వాహకునిగా మీకు ఉన్న కొన్ని బలములు ఏమిటి?
- గృహనిర్వాహకునిగా మీకున్న కొన్ని బలహీమతలు ఏమిటి?
- గృహనిర్వాహకునిగా మీకున్న బలహీనతలను బట్టి సాతాను మీపై ఏ విధమైన దాడి చేయవచ్చును?
- దేవుడు మీ బలములను బట్టి తన రాజ్యములో ఏ విధముగా మిమ్మల్ని ఉపయోగించుకోవచ్చును?

సామెతలు **23:4-5**

ఐశ్వర్యము పొంద ప్రయాసపడకుము. నీకు అట్టి అభిప్రాయము కలిగినను దానిని విడిచిపెట్టుము. నీవు దానిమీద దృష్టి నిలిపిన తోడనే అది లేకపోవును. నిశ్చయముగా అది రెక్కలు ధరించి యెగిరిపోవును. పక్షిరాజు ఆకాశమునకు ఎగిరిపోవునట్లు అది ఎగిరిపోవును.

## 11 వరోజు:    నిర్వాహకత్వపు ఉదారణలు

పాత నిబంధన

నిర్వాహకులుగా మనకు కలిగి ఉన్న బహుమానాలని ఉపయోగించి వేరే వారికి సేవ చేయాలి (1 పేతురు 4:10). వాక్యము మనకు చెబుతుంది మనము మం నిర్వాహకులుగా ఉండాలి అని. కాని ఎప్పుడైనా మనము తక్కువగా ఇచ్చేవారమైతే, వాక్యము ఎక్కువగా ఇవ్వాలి అని చెప్పినప్పుడు అది సవాలుగా ఉంటుంది. అమితంగా చేసేవారమైతే, మీరు శ్రద్ధ కలిగి వుండి నేర్పుగా ఉండాలి అని వాక్యము చెప్పినప్పుడు సవాలుగా ఉంటుంది. కాని మనము ఈ విషయంలో సమతుల్యం కలిగి ఉండి బాధ్యత తీసుకునే ఉదారస్వభావం గలవారమై యుండాలి. క్రింది వచనాల ద్వారా మనం తెలుసుకోవచ్చు ఏ విధముగా మంచి నిర్వాహకులుగా మనం ఉండాలి అని.

1. గృహము నందు: ఆది కాండము 12: 1-9, దేవుడు అబ్రహామును తన గృహమును విడిచి వేరే ప్రదేశానికి వెళ్ళమని చెప్పినారు. మనము మితంగా ఇచ్చేవారమన లేక అమితంగా ఇచ్చేవారమైన ఈ కథ ద్వారా మనం దేవుని యందు పూర్తి నమ్మకం కలిగి వుండాలి. మనకు కలిగి ఉన్న ప్రతిదాన్ని బట్టి.

2. కుటుంబము: ఆదికాండము 22:1-18, దేవుడు అబ్రహామును తన కుమారుని త్యాగం చేయమన్నారు. మనము మితంగా లేక అమితంగా ఇచ్చేవారమైన, ఈ కథ ద్వారా మనం దేవునికి మన కుటుంబాన్ని అప్పగించవలెను అని నేర్చుకోవచ్చు.

3. వృత్తి: దానియేలు 6:1-28, దానియేలు తన వృత్తిని త్యాగం చేసి ఉన్నాడు. ఈ కథ ద్వారా మనము మితంగా లేక అమితంగా ఇచ్చేవారమైతే, మన వృత్తిని కూడా దేవునికి అప్పిగంచే వారిగా ఉండాలి.

4. స్థానం: 1. రాజులు. 2. ఆదీను, సోలమన్ తన అధికారాన్ని స్థానాన్ని దుర్వినియోగించి, అనేక భార్యలు మరియు గొప్ప సంపదను చేకూర్చుకొన్నాడు. మనము తనయొక్క చెడు ఉదాహరణ నుంచి ఏమి నేర్చుకోగలం

ప్రతిబింబం: దేవుని క్రింద పనిచేసే నిర్వాహకులుగా మీయొక్క పాత్రను అర్థము చేసుకోవడానికి, ఈ వచనాలు మీకు ఏ విధంగా సహాయపడతాము.

**<u>12వ రోజు : నిర్వాహకత్వపు ఉదాహరణలు</u>**

నూతన నిబంధన

నూతన నిబంధన నుండి మనం నేర్చుకొనుచుండగా యేసు క్రీస్తు అత్యధికమైన సమర్పణ జీవితాన్ని ఉదాహరణగా తీసుకోవాలి. యేసుక్రీస్తు మన ప్రభువు, మన జీవితాలు ఇక మన కొరకు కాకుండా ఆయన కొరకు జీవించాలి. ఈ క్రింది ఉదాహరణలను గమనిం తెలుసుకొనండి, ఏ విధముగా మన జీవితంలో ప్రతిబింబించగలవు.

1. వృత్తిః మత్తయి 4ః18-22 అపోస్తులు తమ వృత్తిని చాపలు పట్టడం, పన్ను వసూలు చేయటం మరి పౌలు పరిసయుడు, కాని మీరు తమ వృత్తిని విడిచిపెట్టి దేవుని వెంబడించాలి. ఇప్పుడు మనము మన వృత్తిని విడవనవసరము లేదు. కాని మన వృత్తి కుంటే ఎక్కువ ప్రాధాన్యత దేవునికి ఇవ్వాలి.

2. సంబంధాలుః యోహాను 15ః18-22 యేసుక్రీస్తు హెచ్చరించారు. మనము మన స్నేహితులను కోల్పోతాము అని, ఈ లోకము మనలను ద్వేషిస్తుంది అని, మన అన్ని సంబంధాలు కూడా దేవునికి చెందుతాయి.

4. స్థానంః అపోస్తులు 4ః32-37 మత ఆత్యాయ కుటుంబం కొరకు శిష్యులు తమకు కలిగి ఉన్నవన్ని ఇచ్చివేసినారు. కాని వారు ఇప్పుడు వందలాది సహోదరి, సహోదరులు, ఆస్తులను మరియు కుటుంబాలను కలిగి ఉన్నారు (మార్కు 10ః22-30)

5. భవిష్యత్తుః యాకోబు 4ః13-17 మరి ఎవరైతే తమ భవిష్యత్తు గురించి చింతిస్తూ ఉంటారో వారిని బట్టి యాకోబు సవాలు చేస్తున్నారు. యెదట ఇది దేవుని చిత్తమా కాదా అని తెలుసుకోండి తరువాత మీ భవిష్యత్తు ప్రణాళికలను దేవినిలో సమర్పించుకోవాలి.

6. ప్రతి విషయముః లూకా 14ః33 అదే విధంగా మీలో ప్రతి ఒక్కరు తమకు కలిగి వున్నదంతయు విడిచిపెట్టని వాడు నా శిష్యుడు కానేరడు.

**<u>ఫలితాలుః</u>**

మత్తయి 19ః29

ఎవరైతే దేవుని కొరకు తమ గృహాలను, సహోదరి మరియు సహోదరులను, తండ్రి, తల్లి, భార్య పిల్లలు లేక ఆస్తులు కోల్పోని యెడల పరలోకమందు దానికి వందరెట్లు పొందుకుంటారు.

ప్రతిబింబముః దేవుడు ఇచ్చిన వనరుల పట్ల మీ యొక్క బాధ్యతను ఈ ఉదాహరణల ద్వారా మీకు ఏ విధంగా సహాయపడుతున్నాయి?

**13వ రోజు : నిర్వాహకపు సవాళ్ళు**

సాతానుకు దేవుని యొక్క ప్రణాళిక తెలుసు కాబట్టి మనలను అనేక విధాలుగా శోధిస్తు వుంటది. ఇహలోక రీతిగా జీవించాలి అని, కాని మనము మన మనసు నందు పూర్తిగా రూపాంతరము చెంది జీవించాలి. (**రోమ 12:2**). మనము ఎల్లప్పుడు ప్రార్థన చేయాలి. ఆ శోధనలను తోలుసుకోవడానికి (**2 కోరంథి 2:1**)

~~ఈ~~ క్రింది వచనాలు సహాయపడతాయి. ఆ శోధనలను ఏ విధంగా ఎదుర్కోవాలి.

**1.** చింతించటం: మత్తయి **6:25**

మనం ఎప్పుడు ఆతృత కలిగి వుంటామే అప్పుడు మన శోధన చింతించెదము, దీనితో మనం దేవునిపైన నమ్మకాన్ని కోల్పోతుంటాము. ~~ఈ~~ సందర్భంలో దేవుని ప్రశ్నిస్తూ వుంటాము. దేవుడు నా అవసరాలను తీరుస్తారు మనలను పట్టించుకుంటారా, ప్రతి ఒక్కటి దయ చేస్తారా భవిష్యత్తులో దేవుడు నిన్ను చూసుకుంటారా లేదా, దేవుని పైన నమ్మకము కలిగి వుండటానికి పూర్తి సమర్పణ, బలమైన నిర్ణయం కలిగి ఉండాలి. ప్రార్థన చేయండి, మీరు పూర్తి సమర్పణ, సరియైన మరియు బలమైన నిర్ణయంతో దేవునిపై నమ్మకం కలిగి ఉండాలి అని.

**2.** ప్రాధాన్యతలు: మత్తయి **6:33**

మితంగా ఇచ్చేవారు బాధ్యతలకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. అమితంగా ఇచ్చేవారు ఇవ్వటానికి అధిక ప్రాధాన్యత ఇస్తారు. కాని మనం దేవునిలో సమతుల్యతను కలిగి వుండాలి. దేవుడు ఇచ్చిన ప్రతీదాన్ని సరి అయిన రీతిలో ఉపయోగించుకొని దేవునికి మహిమ తీసుకొని రావాలి. ప్రార్థన చేయుడి దేవుని చిత్త ప్రకారంగా మనం ప్రాధాన్యతలను కలిగి ఉండాలి అని.

**3.** శ్రద్ధ: సామెతలు **13:4**

సోమరి ఎంతగానో ఆతృత కలిగి వుంటాడు కాని ఏమి ఫలితం వుండదు. కొంతమంది సాధారణంగా కష్టపడి శ్రద్ధగా పనిచేస్తారు, ఇతరుల కంటే సత్యం ఏమిటంటే మనందరము కొన్ని విషయాలలో కష్టపడి పనిచేస్తుంటాము. కొన్ని విషయాలలో తప్పిపోయి ఉంటాము. యేసు మనలను సవాలు చేస్తున్నాడు. ఇరుకు మార్గం గుండా ప్రయాణం చేయాలి అని. సులువైన మార్గం ద్వారా కాదు. మనము అర్థము చేసుకున్నాము. శిష్యరికము అంటే మన రక్షణ కొరకు ప్రయాస పడాలి అ (**ఫిలిప్స్ 2:12**) మరియు మన క్రియలు మన విశ్వాసానికి ప్రతిరూపము (**యాకోబు 2:14**)

- ప్రార్థన చేయాలి కష్టపడి పనిచేసి దేవుడు ఇచ్చిన వనరులను అభివృద్ది చేసి మన బలహీనతలను, సోమరితనాన్ని ఎదుర్కొని దాని నుండి మార్పు కలిగి ఉండాలి.
- మన యొక్క సోమరి తనము వల్ల ఇతర శిష్యులకు ఏమైనా ప్రభావం చూపుతుందేమోయని సరిచూసుకొని, దాని నుండి బయటకి వచ్చి దేవుడు ఇచ్చిన వనరులను సరిగ్గా ఉపయోగించుకోవాలి.

**4.** నిర్ణయాలు: జాషువా: **24:15** జాషువా ఇశ్రాయేలీయులను సవాలు చేసి ఉన్నాడు. మీరు నిర్ణయము చేసుకోండి మీరు ఎవరికి సేవ చేయాలనుకుంటున్నారు. నిర్ణయం లేకుండా ప్రవర్తనలో మార్పు రాదు. కొన్ని నిర్ణయాలను మీరు వ్రాయండి, మీ యొక్క నాయకత్వపు లక్షణాలతో ఎటువంటి మార్పులను తీసుకొని రావాలనుకుంటున్నారో.

నిర్ణయం **1**:
నిర్ణయం **2**:
నిర్ణయం **3**:

**14**వ రోజు: దేవుని యొక్క ఆనందం

దేవుడు ఇచ్చిన వనరులను మనం సరిగ్గా ఉపయోగించుకున్నప్పుడు దాన్ని బట్టి దేవుడు ఆనందిస్తాడు. ఈ క్రింది వచనాలను గమనించండి. ఏవిధంగా మనం ఇవ్వడం ద్వారా దేవుడు ఆనందపడతాడో.

**1.** దేవుని యొక్క ఆనందం
యోహాను **3:16;** దేవుడు ఆయన కుమారులకు సంతోషంగా, హృదయపూర్వకంగా ఆనందంగా ఇస్తారు.

**2.** క్రీస్తు యొక్క ఆనందం:
హెబ్రీ **12:2** తన ముందు ఉన్న ఆనందం కొరకు సిలువ మరణాన్ని పొందారు.
లూకా **9:57-58** క్రీస్తు సవాలుతో కూడిన జీవితాన్ని ఎన్నుకున్నారు. పరలోక రాజ్యాన్ని విడిచి ఈ లోకానికి రావడానికి నిర్ణయం తీసుకొన్నారు.

**3.** మనయొక్క ఆనందం

- అపోస్తులు **20:35** పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యము
  ఆశీర్వదింపబడటం అంటే అత్యధికమైన ఆనందాన్ని మనం కలిగి ఉండటమే.
- **2** కోరింథి **9:7** దేవుడు సంతోషంగా ఇచ్చే వారిని ప్రేమిస్తారు. ఇవ్వటము సంతోషకరంగా ఉండాలి.

మనం ఇచ్చేదాన్ని బట్టి దేవుడు ఆనందిస్తాడు అని చెప్పినప్పుడు మీకు ఏవిధంగా అనిపిస్తుంది.

**సంబంధిత సమాచారం:** రోజువారి నగదు లావాదేవి నివేదిక (బడ్జెట్). బడ్జెట్ వేసుకొనడం ద్వారా మనకు డబ్బు ఎక్కడికి వెలుతుంది అనే విషయము తెలుస్తుంది లేకపోతే డబ్బు ఎక్కడ ఖర్చు పెట్టడమే తెలీక ఆలోచిస్తుంటాము.

- ఒకవేళ మీరు **20,000** రూపాయలను నెలకు సంపాదిస్తున్నట్లైతే **10** సంవత్సరాలకు మీరు **24** లక్షలను ఖర్చు పెట్టినట్లు
- ప్రతి ఒక్క రూపాయికి లెక్కపెట్టుకొని ముందుగా వాటి కొరకు బడ్జెట్ రాసుకోవాలి. ముందుగా తెలుసుకోవాలి వేటికి ఎంత ఖర్చు పెట్టాలి అని అంతకు మించి ఖర్చు పెట్టకూడదు.
- ఇక్కడ సవాలు ఏమిటంటే ప్రతి నెల ఈ బడ్జెట్‌ను వేసుకోవాలి.
- మీ యొక్క నాయకునితో మాట్లాడండి, సహాయం తీసుకోండి ప్రతి నెల ఏ విధంగా బడ్జెట్ వేసి ఖర్చులను అదుపులో పెట్టాలి అని.
- నెలసరి ఖర్చులు: నెలసరి కానుకలు, ఇంటి అద్దె, పాఠశాల ఫీజు, నీళ్లు, కరెంటు, గ్యాస్, పెట్రోల్, ప్రయాణం, దుస్తులు, కిరాణా, ఇఎంఐ, బయట తినడం, పర్సనల్ కేర్ (జుట్టు, గోర్లు మొదలైనవి) వైద్యం, వినోదం (సినిమాలు, క్రీడలు) బహుమతులు, మరియు పొదుపు
- మొదటగా బడ్జెట్ వేయటం కష్టంగా వుండవచ్చును కాని మూడు నెలల్లో నేర్చుకోవచ్చు. మనం కష్టపడి సంపాదించిన ధనాన్ని వృధాగా పోనియ్యకుండా పొదుపు చేసుకోవటం మంచిది.

## అప్పు పడ్డ యేనుగు

| |
|---|
| నా హృదయం ఎల్లప్పుడూ దేవుని యొక్క సొమ్మును అనుసరిస్తుంది.<br>రేండీ అల్కార్న్, గని యొక్క సిద్ధాంతం |

వారం 1: ఆకాశమునకును, భూమికిని దేవుడైన వానిని మనము గుర్తించాము.

వారం 2: దేవుడు మనకు అప్పగించిన ప్రతీ వనరుకు అధిపతులుగాను, సేవకులుగాను మనం ఉంటాము.

వారం 3: సాతాను తలపెట్టే ఒక పెద్ద పథకాన్ని ఇప్పుడు మనం తప్పక బహిర్గతం చేయాలి.

### అప్పు

రోమీయులకు 13:8

ఒకనినొకడు ప్రేమించుట విషయములో తప్ప మరేమియు ఎవనికిని అచ్చియుండవద్దు. పొరుగువానిని ప్రేమించువాడే ధర్మశాస్త్రము నెరవేర్చిన వాడు.

### దినము 15: దేవుని యొక్క సమకూర్పు

1. **ఆది కాండము 22:14**:-

ఆబ్రహాము ఆ చోటికి యేహోవా యీరే అను పేరు పెట్టెను. అందుచేత యెహోవా పర్వతము మీద చూచుకొనును అని నేటి వరకు చెప్పబడును.

- నీయొక్క కుమారుని నాకు బలిగా అర్పించమని దేవుడు ఆబ్రహామును పిలిచి చెప్పినా అత్యవసర పరిస్థితులలో దేవుడు ఆబ్రహాముకు అన్నీ సమకూర్చాడు.
- ఏఏ విషయాలలో దేవుడు సహాయం చేస్తాడని నమ్మకంగా ఉండకుండా శోధించబడ్డావు?

2. **మత్తయి 6:26**: ఆకాశ పక్షులను చూడుడి; అవి విత్తవు, కోయవు కొట్లలో కూర్చుకొనవు; అయిననూ మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు; మీరు వాటికంటే బహు శ్రేష్టులు కారా?

- యేసు సవాల్: ఆకాశ పక్షులకు దేవుడు ఆహారము సమకూర్చినట్టే మీకును సమకూర్చునని నమ్మాలి.
- ఏ విధంగా దేవుడు మీకు సమకూర్చును?

3. **<u>ఫిలిప్పీ 4:19</u>**: కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును.

- ప్రతీ అవసరతను దేవుడు తీర్చును అని పౌలు శిష్యులను ఉత్సాహపరిచెను.
- ఇప్పటికిప్పుడే దేవుడు నీయొక్క అవసరతలు తీర్చునని ఏఏ విషయాల గూర్చి నీవు ప్రార్థించాల్సి ఉంది?

4. **<u>1 తిమోతి 6:17-19</u>**

ఇహమందు ధనవంతులైన వారు గర్విష్టులు కాక, అస్థిరమైన ధనమందు నమ్మికయుంచక, సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధారాళముగా దయచేయు దేవుని యందే నమ్మికయుంచుడని ఆజ్ఞాపించుము. వారు వాస్తవమైన జీవమును సంపాదించుకొను నిమిత్తము, రాబోవు కాలమునకు మంచి పునాది తమ కొరకు వేసికొనుచు, మేలు చేయువారును, సత్క్రియలు అను ధనము గలవారును, ఔదార్యము గలవారును, తమ ధనములో ఇతరులకు పాలిచ్చువారునై యుండవలెనని వారికి ఆజ్ఞాపించుము.

- ధనవంతులు (మనం) దేవుని యొక్క అనుగ్రహింపును నమ్మకుండా ఉండడానికి ఏది కారణం అని నమ్ముతున్నాడు.
- మనకు కావలసిన సమస్తమును సుఖముగా అనుభవించుటకు దేవుడు ఆశీర్వదిస్తున్నారని నీవెందుకు అనుకుంటున్నావు?
- ఏ విధంగా ~~ఈ~~ ఆజ్ఞ నీకు అన్వయించబడుతుంది.
- దేవుడు దయచేసే అన్ని మేళ్ళు నీ జీవితాన్ని ప్రభావించేలా ప్రార్థన చేయండి.

**<u>రోజు 16: ప్రపంచ సందేశము -1</u>**

పరిచయం: సాతాను ప్రణాళికలు

నిర్గమ కాండం 22:25

నీవు నా ప్రజలలో ఎవరికయినా అవసరంలో డబ్బు ఇచ్చినపుడు అప్పుగా, దానిని మితంగా ఆశించకు. వడ్డీ లేకుండా ఇవ్వు.

యోహాను 8:44

నీవు నీ అపవాది అయిన తండ్రి నుండి పుట్టియున్నావు. మొదటి నుండి వాడు చెడు తలంపులు కలిగి, నిజము పలకకుండా, అబద్దీకుడయి ఉన్నాడు.

ప్రకటనలు 12:9

సాతాను, ఈ ప్రపంచాన్ని అధఃపాతాళానికి మార్గంగా నడిపిస్తున్నాడు.

ఈ సమాజం మొత్తం ఆకర్షణీయంగా ఉంటుంది. ప్రార్థన చేస్తూ దేవుని వైపు తిరిగి చూడు నిజమైన నీతిని కొరకు జీవించు.

1. నీవు లక్ష్యపెట్టబడ్డావు

చరిత్రలో వ్యాపారంలో అప్పు ప్రముఖ పాత్ర పోషించింది.

| | | |
|---|---|---|
| 1910లో | : | సియోర్స్ కేటలాగ్ చెప్పారు. అప్పుచేసి వస్తువులను కొనడం వేరు. అప్పు నియంత్రించబడినది. |
| 1950లో | : | డైనర్స్ క్లబ్ చెప్పారు. తీసుకున్నది అప్పుని వాయిదాల రూపంలో చెల్లించవచ్చు. |
| 1958 | : | బ్యాంక్ ఆఫ్ అమెరికా, దాదాపు అరవై వేల మందిని ''వీసా'' రూపంలో ఆకర్షించింది. |
| 2010 | : | దాదాపు నూటాయాభై డాలర్లు ప్రతీ సంవత్సరం క్రెడిట్ కార్డు హోల్డర్ల ద్వారా ఒక సంపాదనగా వస్తుంది. |

2. అబద్ధాలకు తండ్రియైయున్నాడు॥

ఈ ఆధునిక ప్రపంచంలో వ్యాపారంలో అబద్ధాలు కోకొల్లలు

| | | |
|---|---|---|
| అబద్ధం | : | అప్పు మన అవసరాలను తీరుస్తుంది. |
| నిజం | : | అనవసరపు ఆర్థిక సమస్యల్లో ఇరుక్కునేలా చేస్తుంది. వడ్డీ ఎక్కువ వల్ల చాలా నష్టాలు. |
| అబద్ధం | : | నెలసరి ఆదాయం అంచనా వేయడం వల్ల ఏదయినా వస్తువు కొనవచ్చో లేదో తెలుస్తుంది. |
| నిజం | : | వ్యాపారస్తులు చెప్పే నెలసరి వాయిదాలు చాలా ఆకర్షణీయంగా ఉండడంలో అవసరం లేకున్నా, స్తోమతకు మించి మనం వస్తువులను కొంటాము. |
| అబద్ధం | : | క్రెడిట్‌కార్డు వాడటం వలన మనకు పాయింట్లు పెరిగి, ఎక్కువడబ్బు జమ అవుతుంది. |
| నిజం | : | మనం ఖర్చు పెట్టే దానిపై 20 శాతం అధికంగా బ్యాంకుకి చెల్లిస్తాము. |

మీరు నిజ జీవితంలో ఈ విధంగా విన్న అబద్ధాలు రాయండి.

**రోజు 17**: ప్రపంచానికి సందేశం :2

**సామెతలు 18:11**

ధనికుడు తన డబ్బునే తన పట్టణంగా చేసుకుంటాడు. తన గోడలను తన కొలతగా పెట్టుకుంటాడు.

- అవి అతని ఏమని గుర్తు చేస్తాయి అంటే నీవు ధనికుడవు. ఔను నీవు!
- నీవు ప్రపంచం దృష్టిలో మోసగింపబడతావు. జాగ్రత్త!
- నీ సంపాదన పట్ల నీవు అతి జాగ్రత్త చూపించాలి
- నీవు ధనము పట్ల ఆశ చూపుతూ నిజమైన దేవుని అనుసరించట్లేదు. డబ్బు, దేవుడు ఇద్దరూ ఒకేచోట ఉండరు.

**1.** మన పొరుగువారితో పోల్చుకోవడం:

వాక్యం మొత్తం వినిన తరువాత కూడా! మనం మన పొరుగువారితో పోల్చుకుంటున్నామా? మన పొరుగువారికి మంచి టివి, కారు, బట్టలు, ఒక మంచి ఇల్లు కలిగి ఉండడం. దానిని బట్టి మనం ఆకర్షితులవుతామా! ఇవన్నీ మన స్థోమతకు మించి మనం డబ్బు ఖర్చు పెట్టేలా చేస్తున్నామా? ఆలోచించుకోవాలి.

**2.** ఈ మధ్య అందుబాటులోకి వచ్చిన ఆధునిక పరికరాలు:

నీ స్థోమతకు మించి, నీ సంపాదనకు మించి నీవు అవసరం లేకున్నా ఆధునిక పరికరాల కోసం డబ్బు వెచ్చిస్తున్నావా?

**3.** మనకు మంచిగా అనిపించేది: మనం స్తోమత లేకున్నా బయట హోటళ్ళలో తినడానికి డబ్బు వెచ్చిస్తూ ఉంటాము. పండుగలకు, సందర్భాలకు డబ్బు ఖర్చు పెడుతుంటాము. ఇవేమీ పాపంలో పడవేయవు. కానీ నీ స్తోమతకు మించి ఖర్చుపెడుతున్నావా? ఒకవేళ అలా ఖర్చుపెడితే నీవు ఆగి ఆలోచించుకోవాలి! ఆకర్షణీయమైన ప్రకటనలను చూసి నిన్ను నీవు మోసపరచుకోకు. ప్రార్థన కోసం సమయం వెచ్చించు. సాతాను ఆలోచనలు దూరం చేసుకో.

రోజు 18ః అప్పు తీసుకోవడం అప్పు ఇవ్వడం

సామెతలు 22ః7

ధనికుడు తన డబ్బునే నియంత్రించాలని చూస్తాడు. అప్పు తీసుకున్న వాడు అప్పు ఇచ్చిన వానికి బానిస.

- నీవు ఒకవేళ అప్పు తీసుకున్నావా? నీవు ఒక బానిసవు.
- ~~ఈ~~ ఈ వాక్యం నమ్మబుద్ధి కావట్లేదా! నీవు డబ్బు తిరిగి ఇయ్యకపోతే అప్పు ఇచ్చిన వారి ప్రవర్తన నీతో ఎలా ఉంటుందో చూడు.

**కొన్ని సలహాలు**

**1.** డబ్బు అప్పు తీసుకొనవద్దు ః

నీవు బానిసగా ఉన్నావా! అది నీకు అతనికి మధ్య సంబంధాన్ని పాడుచేస్తుంది. వ్యక్తిగత భారీ అప్పులు లేదా వడ్డీకి అధిక ధరల వద్ద అప్పు చేయరాదు. **2** శాతం వడ్డీ అంటారు. కానీ చివరగా లెక్కలు వేసి **24%** వరకూ డబ్బు లాగుతారు. చాలామంది నెలకు నూటికి **3** నుండి **4** రూపాయల వడ్డీ అప్పు తీసుకుంటారు. కానీ అలా కట్టిన వాళ్లెవరూ లేరు.

**2.** **డబ్బు అప్పు ఇవ్వకండిః** దగ్గరి స్నేహితులు ఎవరికీ కూడా డబ్బు అప్పు ఇవ్వకండి. అది మీతో సంబంధాన్ని పాడు చేస్తుంది. బానిసలుగా చేసుకోవద్దు. యేసు ప్రభువు వారు చెప్పియున్నారు. అప్పు ఇవ్వ! కానీ తిరిగి ఆశించకు! ఒక బహుమానంగా ఇవ్వు.

**3.** **అవసరానికి మాత్రమే అప్పు**ః బ్యాంకుకు సంబంధించి అప్పు తీసుకునేప్పుడు ఎదుటి వారి మాటను నమ్మి తీసుకొనవద్దు. స్వతహాగా ఆలోచించి తీసుకోవాలి.

**4.** **అప్పుల ఊబిలో చిక్కుకొనవద్దుః** అప్పు తీసుకోవడం, తిరిగి చెల్లించడం మనకు పెద్ద తేడాగా ఏమి అనిపించకపోవచ్చు. అన్ని వ్యాపారస్తులు నీ దగ్గరి నుండి పెద్ద మొత్తంలో వడ్డీ ఆశిస్తారు. కాబట్టి అప్పు తీసుకోవడం ఎంతవరకు సబబు?

రోజు 19ః గణన చేయడం – వడ్డీకి సంబంధించిన నియమాలు.

సామెతలు 13:11

అవినీతిగా సంపాదించినది తుడిచిపెట్టబడుతుంది. నీతిగా దాచిపెట్టిన కొంచెము అయినా అమితం అవుతుంది.

గణన కలిగి ఉండకపోవడం. అధిక వడ్డీ కలిగి ఉండడం. నిన్ను డబ్బు కోల్పోయేలా చేస్తుంది.

**రెండు ఉదాహరణలు**

1. **అప్పుల్లో కూరుకుపోవడం:** ముప్పయి సంవత్సరాల వయస్సు గల ఒక జంట జాన్ మరియు జేన్. వారి మొదటి కుమారుడి పుట్టినరోజు వేడుకలకు రూ. 10,000/- అప్పు తీసుకున్నారు. వారు వంద రూపాయలకి 3 రూపాయల చొప్పున వడ్డీకి తీసుకున్నారు. అది వారికి చాలా కొంచెంగా అనిపించి తీసుకున్నారు. కానీ సంవత్సరం తరువాత వారు చెల్లించవలసిన మొత్తం 14,258 రూపాయలు. మొత్తంగా వారు 42.58% వడ్డీ చెల్లించవలసి వచ్చింది. రెండు సంవత్సరాల తరువాత మొత్తం చెల్లించవలసిన సొమ్ము 20358. ఈ విధముగా అప్పు తీసుకున్నవారు కూరుకుపోతున్నారు.

**2వ ఉదాహరణ:** టీనా తల్లిదండ్రులు, టీనా పెళ్ళికి బంగారు కొనాలనుకున్నారు. వారి వారి సంబంధీకుల నుండి యాభైవేల రూపాయలు, రెండు సంవత్సరాల కాలంనకు వడ్డీ తీసుకున్నారు. రెండు సంవత్సరాలకి వారికి చెప్పబడింది మొత్తం 52536. కానీ వారు చెల్లించవలసినది 80422 రూపాయలు మొత్తంగా వడ్డీ కలిపి వారు అధికంగా చెల్లించవలసి వచ్చింది.

- ➢ డబ్బున్న ధనికులు వాడేసిన కార్లను కొంటున్నారు. ఒక మంచి సొంత గృహాన్ని కూడా కలిగిలేరు.
- ➢ లాటరీ విధానం పేదవారి కోసం, కాని టికెట్ డబ్బులను ఎంతోమంది పోగొట్టుకుంటున్నారు.
- ➢ నీవు దేవుని దృష్టికి నీతిగా ప్రవర్తిస్తూ సంపాదిస్తే, అధికంగా ఆశించు.

**లూకా 16:10**

ఎవరయితే కొద్దిపాటితో నమ్మిక ఉంచుతారో, వారు ఎక్కువయందు కూడా నమ్మిక ఉంచుతారు. ఎవరయితే కొద్దిపాటి అవినీతి కలిగి ఉంటారో వారు ఎక్కువ అవినీతిని కూడా కలిగి ఉంటారు.

రోజు 20: నా అప్పుకు నేను బాధ్యత

కీర్తనలు 37: 21-26

మోసం చేసి అప్పు తీసుకున్నవాడు, తిరిగి చెల్లించడు. కాని నీతి గలవాడు ధారళంగా తిరిగి చెల్లిస్తాడు. దేవుడు ఆశీర్వాదం ఉంటేనే మన భూమి ఫలిస్తుంది. లేదా అదే భూమి నశించిపోతుంది

దేవుని యందు నమ్మిక ఉంచిన వారికి ఆయన చేయిపట్టి నడిపిస్తాడు అటువంటి వారు తొట్రిల్లరు.

నీతిగలవారు ధన్యులు. వారు అడిగిన వారికి దానం చేస్తారు. హృదయపూర్వకంగా ధారాళంగా, ఉచితంగా ఇస్తారు. వారు కుమారులు ఆశీర్వదింపబడతారు.

అవినీతి గలవాడు అప్పు తీసుకుంటాడు. దానికి తగినట్టుగా తిరిగి చెల్లిస్తాడు.
నీతిగల వారిని దేవుడు దీవిస్తాడు. ప్రార్థన చేసి అడుగు. నీ అవసరతలను దేవుడు తీరుస్తాడు.

వికిపీడియా పుస్తకం ప్రకారం, అప్పు తీసుకున్నవాడు ఎక్కువ కష్టాలలో పడతాడు. శారీరక, ఆర్థిక, మానసికంగా క్రుంగిపోతాడు. అటువంటి వారు పనిచేయడానికి ఇష్టపడరు. మన ప్రక్కన వారితో సంబంధాలలో మార్పు, పని దొరకకపోవడం అభద్రతా భావానికి లోబడడం, సంబంధాలలో అభద్రతా భావం కలిగి ఉండడం.

